



# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 20 నవంబర్ 2025


## ప్రభుత్వ భూములపై బుల్డోజర్ దాడి

# అక్రమ నిర్మాణాల నేలమట్టం...

### సర్వే నంబర్ 993,994,673 లో వెలిసిన అక్రమ నిర్మాణాల కూల్చివేత...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మండల పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 993, 994, 673, లో వెలిసిన అక్రమ నిర్మాణాలను బుధవారం తాసిల్దార్ ఆదేశాల మేరకు కూల్చివేతలు చేపట్టారు..ఈ సందర్భంగా తాసిల్దార్ వై.వెంకటేష్ మాట్లాడుతూ... భూ కబ్జా దారులకు స్పష్టమైన హెచ్చరిక ప్రభుత్వ స్థలాలపై అక్రమ నిర్మాణాలు చేపట్టి విక్రయాలు జరిపిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆస్తి అపారనకు ప్రయత్నిస్తే చట్టం దాటలేరని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ భూముల్లో అక్రమాలు జరిపితే అక్రమాలపై ప్రభుత్వం ఉక్కుపాదం, ప్రతి చదరపు అడుగును తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఆయన తెలిపారు.ప్రభుత్వ భూమిపై కబ్జ చేస్తే శిక్ష కాయం కూల్చివేతతో పాటు కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.ఈ కూల్చేత కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాడి క్లీనర్ల వినియోగంతో నాణ్యమైన ధాన్యం

**ఆధునిక పాడి క్లీనర్లతో వరి సేకరణ రైతులకు లాభాలు, నాణ్యతకు హామీ**

**1. 40 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ 186.40 కోట్ల చెల్లింపులు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




**నర్సాపూర్ మేజర్ న్యూస్ :**

కౌడిపల్లి మండలం రాయిలాపూర్ గ్రామం లో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలను బుధవారం నాడు పరిశీలించారు. రైతులకు పారదర్శకంగా, నష్టాలు లేకుండా ధాన్యం కొనుగోలు చేసే విధానంపై సూచనలు సలహాలు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో వరి సేకరణ ప్రక్రియ కీలక భూమిక పోషిస్తోందని,జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరుగుతున్నాయన్నారు. గత సంవత్సరం ఇదే నెలలో 16,060 మంది రైతుల నుంచి 90.728 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ 56.12 కోట్ల చెల్లించగా ప్రస్తుత సీజన్ ఇప్పటివరకు 37,117 మంది రైతుల నుండి 1.40 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ 186.40 కోట్ల చెల్లింపులు

మిగతా 2 లో..

# ఇంటర్‌లో శత శాతమే ఫలితాలే లక్ష్యం

### నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శివకోటి



**మేజర్ న్యూస్, నంగునూరు:-**

పనిలో అంకిత భావం, సాధించాలనే పట్టుదల ఉంటే లక్ష్యాన్ని చేరుకోవడం కష్టం కాదు. ఇందుకోసం కావలసింది క్రమశిక్షణతో కూడిన కృషి మాత్రమే. ఇంటర్ లో శత శాతం ఫలితాలే లక్ష్యంగా పెట్టుకుని నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు కళాశాల ప్రారంభ సమయానికి ముందు ఒక గంట, కళాశాల సమయం ముగిసిన తరువాత గంట సేపు ప్రత్యేక తరగతులు

మిగతా 2 లో..

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



ఈ ప్రపంచం గుర్తించిన గొప్ప నేత ఇందిరా గాంధీ ఆమె కుటుంబం దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబం సంగారెడ్డి, మెదక్ జిల్లా ప్రజలకు ఇందిరా గాంధీ గారి తో ప్రత్యేక అనుబంధం ఉంది మెదక్ పార్లమెంట్ నుండి ఎంపి గా గెలిచి ప్రధాని అయ్యారు అప్పటి మెదక్ జిల్లా కాంగ్రెస్ అగ్ర నేతలు రామ్ చంద్రా రెడ్డి, బాగా రెడ్డి ల కోరిక మేరకు ఇక్కడి నుండి ఎంపి గా పోటీ చేసి గెలిచారు.ఇందిరా గాంధీ గారు ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించాలి, ఉద్యోగాలివ్వాలనే సంకల్పం తో సంగారెడ్డి కి ఆర్డినెన్సు ఫ్యాక్టరీ తెచ్చారు. బిడిఎల్( భారత్ డైనమిక్స్ లిమిటెడ్) తెచ్చారు, ఇక్రిశాట్ తెచ్చారు. ఈ దేశం లో ప్రధాన మంత్రి

మిగతా 2 లో..

# కౌడిపల్లి ఉన్నత పాఠశాల పిఎంసి నిధులు గోల్మాల్ ...?

**పీఎం శ్రీ నిధుల దుర్వినియోగంపై సమగ్ర దర్యాప్తు చేయిస్తా**

**మెదక్ ఎంపి రఘునందన్ రావు**

**నర్సాపూర్ మేజర్ న్యూస్ :**

శ్రీ ప్రైమరి విద్యాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయించిన పీఎంసీ నిధుల దువ్వినీయోగం పై కలెక్టర్ ఆధ్వర్యంలో సమగ్ర దర్యాప్తు త్వరలోనే చేయిస్తానని, అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని మెదక్ ఎంపీ రఘునందన్ రావు హెచ్చరించారు. బుధవారం నాడు మండల పరిధిలోని ధర్మసాగర్ హనుమాన్ ఆలయ మొదటి వార్షికోత్సవానికి హాజరై ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు విలేకరులతో మాట్లాడుతూ కౌడిపల్లి ఉన్నత పాఠశాలలో 2024-25 సంవత్సరానికి సంబంధించి పిఎంసి నిధులు గోల్మాల్ జరిగినట్లు తన దృష్టికి వచ్చిందని దీనిపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి దర్యాప్తు చేయిస్తానని తెలిపారు. తాను కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశంలో సైతం చర్చిస్తానని ఆయన తెలిపారు. మొదటి వార్షికోత్సవానికి హాజరైన బిజెపి ఎంపీ రఘునందన్ రావు జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ల, ఉపాధ్యక్షులు



మిగతా 2 లో..

# పాడి క్లీనర్ల వినియోగంతో నాణ్యమైన ధాన్యం





(మొదటి పేజీ తరువాయి..)

జరిగాయన్నారు. గతంలో కంటే మెరుగ్గా ధాన్యం కొనుగోలు జరుగుతుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులు తెచ్చిన వడ్లను ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసి తూకం వేయడం జరుగుతోందని, ఈ విధానం వల్ల ధాన్యంలో ఉన్న ధూళి, ఇతర అశుద్ధ పదార్థాలు తొలగిపోయి రైతులకు తూకం నష్టాలు గణనీయంగా తగ్గుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు 37,117 మంది రైతుల నుండి మొత్తం1.40 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి సేకరించిన ధాన్యాన్ని లారీల ద్వారా రైస్ మిల్లులకు పంపినట్లు ధాన్య రుసుములు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేయడం వల్ల రైతులకు ప్రతీ క్వింటాలు పై 1 కిలో 500 గ్రాముల వరకు ఆదా అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఈ విధానం అత్యంత ప్రయోజనకరమని పేర్కొని, ప్రతి రైతు తప్పనిసరిగా (ప్యాడి క్లీనర్ వినియోగం) చేయాలని సూచించారు. పాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసేందుకు రైతులు మరింత ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రమైన ధాన్యం అందుబాటు వంటి ప్రయోజనాలు లభిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి..)

గా ఇందిరా గాంధీ గారు చేపట్టిన సంస్కరణలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందాయి.. గరిభి హటావో నినాదం తో ఈ దేశం లో పేదరికాన్ని పారదోలారు. ఈ దేశం లోని భూమి లేని నిరుపేదలకు , రైతుల కు భూములు పంచారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు పంచారు.. రోటీ , కపడా ఔర్ మకాన్ నినాదం తో దేశం లోని నిరుపేదల స్థితిగతులను మార్చే కృషి చేశారు. బీజేపీ నాయకులను నేను ఒకటే ప్రశ్నించదలుచుకున్న. చాలా సార్లు మోడీ , అమిత్ షా, బీజేపీ నేతలు మాట్లాడు తుంటారు. ఈ దేశం కోసం రక్తం ఇస్తా ప్రాణం ఇస్తాం అని బీజేపీ నేతలు అంటారు.. కానీ ఏ బీజేపీ నాయకుడు ఇంతవరకూ ఎవరు ఈ దేశం కోసం రక్తం ఇవ్వలేదు, ప్రాణం ఇవ్వలేదు.. ఈ దేశం కోసం తన రక్తాన్ని , ప్రాణాలను ఇవ్వడానికి తాను సిద్ధం అని ఇందిరా గాంధీ ఎన్నో సార్లు చెప్పారు.. కేవలం మాటలు చెప్పడం కాదు ఆమె అన్నట్టుగానే దేశం కోసం తన రక్తాన్ని, ప్రాణాలు అర్పించిన వ్యక్తి ఇందిరా గాంధీ. దేశం కోసం బీజేపీ నాయకులు ఎవరైనా తన రక్తాన్ని , ప్రాణాలను అర్పించారా?

# కొడిపల్లి ఉన్నత పాఠశాల పిఎంసి నిధులు గోల్మాల్ ...?

(మొదటి పేజీ తరువాయి..)

రాజేందర్ లను హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు జీవన్ గౌడ్, ప్రదీప్ గౌడ్, పుండరీకం గౌడ్, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్, మల్లేశం, స్వామి నాయిని, తిమ్మాపూర్ శ్రీహరి గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఇంటర్‌లో శత శాతమే ఫలితాలే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు ఈ ప్రత్యేక తరగతుల్లో ఆరోజు చెప్పిన పాఠ్యాంశాలను పునశ్చరణ చేయించడంతో పాటు, స్టడీ అవర్ నిర్వహిస్తున్నారు. ఇందు కోసం ప్రత్యేక తరగతులను గత నెల(అక్టోబర్) 6 వ తేదీ నుంచి ప్రారంభించారు. కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 20 మంది, బీపీసీలో 16 మంది, సీఈసీలో 30 మంది కలిపి 66 మంది విద్యార్థులు, ఇంటర్ రెండవ సంవత్సరం ఎంపీసీలో 28 మంది, బీపీసీలో 19 మంది, సీఈసీలో 22 మంది కలిపి 69 మంది విద్యార్థులు చదువుతున్నారు. మొత్తం మీద ఇంటర్ సంవత్సరాలలో 135 మంది విద్యార్థులు కళాశాలలో చదువుతున్నారు. ప్రతి వారం వారంతపు పరీక్షలను నిర్వహిస్తూ వారంతపు పరీక్షలలో వచ్చిన ఫలితాల ఆధారంగా విద్యార్థులను గ్రేడ్ లుగా విభజించి బోధన చేస్తున్నారు. లోప నివారణ బోధన చేస్తున్నారు. ఇంటర్ లో శత శాతం ఫలితాలను సాధించేందుకు ముందస్తు ప్రణాళిక వేసుకున్నారు. ఇందుకోసం ప్రతి నెల విద్యార్థుల తల్లిదండ్రులతో కళాశాల ప్రధానాచార్యుడు శివకోటి ఆధ్వర్యంలో అధ్యాపకులు తరచూ సమావేశం అవుతున్నారు. విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు తెలియజేస్తున్నారు. ఇంటి వద్ద విద్యార్థులకు చదువుకునే వాతావరణం కలిగించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. తరచూ తరగతులకు గైర్హాజరు అయ్యే విద్యార్థులను గుర్తించి తల్లిదండ్రులకు సమాచారం అందించి విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. గత నెల ఆరవ తేదీన ప్రారంభిన ప్రత్యేక తరగతులకు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెరగడమే కాక, విద్యా ఫలితాలు మెరుగవుతున్నాయి. మొదట్లో ప్రత్యేక తరగతులకు విద్యార్థులు తక్కువ సంఖ్యలో హాజరైనా.. తరవాత హాజరు శాతం పెరిగింది. ప్రతి రోజు ఈ ప్రత్యేక తరగతులకు 95 శాతం విద్యార్థులు హాజరై పాఠ్యాంశాలలో తమ సందేహాలను అధ్యాపకులతో నివృత్తి చేసుకుంటున్నారు.

**నీట్, ఎంసెట్ లకు ప్రత్యేక శిక్షణ**

**– శివకోటి, ప్రధానాచార్యుడు, నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల.**



నంగునూరు జూనియర్ కళాశాలలో ఇంటర్లో శత శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక తరగతులను నెల రోజుల నుంచి నిర్వహిస్తున్నట్లు కళాశాలకు ప్రధానాచార్యుడు శివకోటి తెలిపారు. తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎంసెట్, నీట్ వంటి పోటీ పరీక్షలకు హాజరయ్యేందుకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. నిపుణులైన అధ్యాపకులు ప్రతిరోజు ఎంసెట్, నీట్ పరీక్షల్లో శిక్షణ ఇస్తున్నారని వివరించారు.

# బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గిద్దె రాజు మరణం

**రాజకీయ వర్గాల్లో విషాదం...**

**బిజెపి పెద్దల నివాళులు... గిద్దె రాజు మరణం పట్ల సంతాపలు వెల్లువ..**

**గిద్దే రాజుకు ఘన నివాళి... చివరి వీడ్కోలు వద్ద అభిమానుల రద్దీ...**

**గుమ్మడిదల మేజర్ న్యూస్**

బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గిద్దె రాజు మరణం పట్ల పార్టీకి తీరని లోటని బిజెపి నాయకులు మంబాపూర్ యాదగిరి పేర్కొన్నారు. పార్టీకి అంకిత భావంతో పనిచేసిన గిద్దె రాజు ఇక లేరనే వార్త కార్యకర్తలను కుంగతీసింది. ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు యాదగిరి మాట్లాడుతూ... బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గిద్దె రాజు ఆకస్మిక మరణంతో బిజెపి వర్గాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి అని అన్నారు. స్థానిక ప్రజలతో ఎప్పుడు అనుసంధానంగా ఉండే గిద్దె రాజును కోల్పోవడం పెద్ద లోటుగా భావిస్తున్నామని తెలిపారు. మరణ వార్త తెలిసిన వెంటనే బిజెపి నేతలు కార్యకర్తలు కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించాము, అని తెలిపారు. 30 ఏళ్ల పార్టీని నమ్ముకుని పార్టీ విస్తరణలో కీలక పాత్ర పోషించిన ఆయన సేవలను, నేతలు స్మరించుకున్నారని అన్నారు. చిరునవ్వుతో అందరితో కలిసిపోయే నాయకుడిగా గిద్దెరాజు ప్రాంతీయ, రాజకీయాలు ప్రత్యేక గుర్తింపు సంపాదించారు అని అన్నారు. అంత్యక్రియలకు రాజకీయ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలు హాజరై నివాళులు అర్పించారు, అని తెలిపారు.



# అక్రమ కలప రవాణా అడ్డాలు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలో వెంచర్లు, రోడ్లు, లేఅవుట్ల పేరిట భారీ స్థాయిలో చెట్ల నరికివేత జరుగుతుండటం ప్రజల్లో తీవ్ర ఆందోళనకు కారణమైంది. అనేక గ్రామాల పరిధిలో భూమి డెవలప్మెంట్ చేపడుతున్న వ్యాపారులు అటవీశాఖ అనుమతులు లేకుండా పెద్దఎత్తున చెట్లు నరికేసి, కలపను రహస్యంగా రవాణా చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అభివృద్ధి పేరుతో భూ లెవలింగ్, రోడ్ల నిర్మాణం కోసం చెట్లను ఏపీపీగా నరికివేయడం సాధారణంగా మారిపోయింది. కానీ చట్టప్రకారం అటవీశాఖ, రెవిన్యూ శాఖ, పర్యావరణ విభాగం అనుమతి పొందకుండా ఒక్క చెట్టును కూడా తొలగించేందుకు వీలు లేదు. వెంచర్ యజమానులు నియమాలను పట్టించుకోకుండా కలప కర్మాగారాలకు ట్రాక్టర్లు, లారీల ద్వారా కలపను తరలిస్తున్నారు. ప్రతి రోజు రాత్రి వేళల్లో కలప రవాణా సాగుతుండగా, దీనిపై అటవీశాఖ, రెవిన్యూ, పోలీసు శాఖలు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. చట్టవిరుద్ధంగా జరుగుతున్న చెట్ల నరికివేతను అడ్డుకోవడంలో అధికారులు చర్యలు తీసుకోకపోతే పర్యావరణానికి భారీ నష్టం వాటిల్లుతుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. మండలంలో జరుగుతున్న ఈ అక్రమ కలప రవాణాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వందేమాతరం శతాబ్దిన్నర సంబరాలు

## స్వాతంత్ర్య స్ఫూర్తి ప్రతిధ్వని
## బంకిమ్ బానికి శతాబ్దినర శుభాకాంక్షలు వందేమాతరం సంబరాలు...





**పటాన్ చెరు మేజర్ న్యూస్**

వందేమాతర గీతం రచించిన బంకిమ్ చంద్ర చటర్జీ 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు డిసెంబర్ 1 న పటాన్చెరు పట్టణంలో 30 వేల మంది విద్యార్థులతో సామూహిక వందేమాతరం గీతాలపన కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు స్థానిక శాసనసభ్యులు గూడెం మైపాల్ రెడ్డి తెలిపారు..బుధవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 150 ఏళ్ల సంబరాలు కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 150 ఏళు ్లగా దేశభక్తిని మేల్కోల్పోతున్న వందేమాతరం గీతం ప్రత్యేక వేడుకలతో ప్రతిధ్వనించింది అని ఆయన అన్నారు.బంకించంద్ర చటర్జీ రాసిన ఈ మహా గీతం శతాబ్దిన్నర కాలంగా జాతీయ స్ఫూర్తి కి ఆధారంగా నిలిచింది అని తెలిపారు. ఈ గీతం భారత స్వాతంత్ర పోరాటంలో పోరాటయోధులకు ప్రేమరణగా నిలిచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. శతాబ్దిన్నరైన వందేమాతరం గీతం నేటికీ దేశ ప్రజలు అదే ఉత్సాహం అదే స్ఫూర్తిని నింపుతుంది అని అన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు ప్రైవేటు ప్రభుత్వ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు సాయిలు కూతురు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగి నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని బుధవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ల ను కోరిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి అలాగే నారాయణఖేడ్ మండలం అబ్బెంద కింది తండాకు చెందిన పరశురాం ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారి వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, నాయకులు నందు పటేల్, దేవి సింగ్, రాములు నాయక్, రవీందర్ నాయక్, బాల్య నాయక్, నారాయణ, మల్గొండ, వెంకట్, రాంసింగ్, దమ్లా నాయక్ సత్తయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు



# దేశ అభ్యున్నతి కోసం పాటుపడిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ

**మిరుదొడ్డి, మేజర్ న్యూస్......**



దేశ అభ్యున్నతి కోసం పాటుపడిన ఉక్కు మహిళ మాజీ ప్రధానమంత్రి కాంగ్రెస్ పార్టీ దివంగత నాయకురాలు ఇందిరాగాంధీ అని మిరుదొడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మద్దెల సుదర్శన్, ఉపాధ్యక్షులు రంగనబోయిన రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం రోజున ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు ఇందిరా గాంధీ గరిభీ హఠావో నినాదంతో ముందుకు వచ్చారు అని అన్నారు. పేద ప్రజలకు అండగా ఉండేందుకు ఇందిరమ్మ ఇళ్లు తో పాటు వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేశారు అని అన్నారు. ప్రధానిగా బాధ్యతలను స్వీకరించిన కొత్తలోనే అధికార యంత్రాంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారు అని అన్నారు. భారత ప్రభుత్వపు అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ను స్వీకరించిన మొట్టమొదటి మహిళగా స్థానం సంపాదించింది అని అన్నారు. ఇందిరమ్మ ఆశయాలను కొనసాగించేందుకు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ పాలన అందిస్తున్నాం అని అన్నారు. అర్హులైన నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లుతో పాటు మహిళలకు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నది అని అన్నారు. హిందుత్వం పేరుతో కేంద్ర మోదీ ప్రభుత్వం దేశాన్ని విభజిస్తున్నాడు అని దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చీకటి ఒప్పందం స్నేహితులైన బిజెపి బీఆర్ఎస్ కు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారు అని అన్నారు. రాష్ట్రంలో ఇంకా 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంను ప్రజలు అశ్వేర్వదించాలి అని అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. సీనియర్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను బొల్లారంలో ఘనంగా నిర్వహించారు.బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీలో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి, స్థానిక బాలాజీ నగర్ వాసుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా గుండ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశపు కీర్తిని ప్రపంచం నలుమూలల చాటిచెప్పిన ఉక్కు మహిళా ఇందిరాగాంధీ అని ఈ సందర్భంగా కొనియాడారు.ఆమె రాజకీయ, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడుదోడుకులను ఎదుర్కొని శక్తివంతమైన నాయకురాలిగా భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది అని అన్నారు.భారతదేశ మొట్ట మొదటి మహిళా ప్రధానిగా భాద్యతలు స్వీకరించినా మహిళా ఇందిరాగాంధి అని గుర్తు చేసారు.ఇందిరాగాంధీ ప్రధానిగా భాద్యతలు స్వీకరించిన తర్వాత ఎన్నో విప్లవాత్మమైన మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. భారతదేశ ప్రధానిమంత్రిగా రెండుసార్లు భాద్యతలు చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను , సందీప్ రెడ్డి, సుధాకర్, ప్రభు,మని చెందన్, రాజు, వికాస్, సోను కార్తీక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# విగ్రహాల తొలగింపు పై, సమీక్ష సమావేశం.




**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండల కేంద్రంలో చౌరస్తా, ఆర్ అండ్ బి రోడ్డుపై ఏర్పాటు చేసిన వివిధ విగ్రహాలను తొలగింపు పై, వివిధ కుల సంఘాల సమక్షంలో సిఐ అనిల్ కుమార్, ఎమ్మార్వో జంగేశ్వర్, సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినారు .కుల సంఘాలు ఏర్పాటు చేసుకున్న విగ్రహాలను ,ఆకుల సంఘాలు ,వారికి అనుకూలంగా ఉన్నచోట( రోడ్డుపై కాక) ఏర్పాటు చేసుకోవాలని, తెలిపినారు. ఈ కార్యక్రమం లో ,సీఐ అనిల్ కుమార్, ఎస్సై లవ కుమార్, ఎమ్మార్వో, జంగేశ్వర్, ఆర్ అండ్ బి అధికారులు ,వివిధ సంఘాల అధ్యక్షులు ,సభ్యులు పాల్గొన్నారు.

# డిసిసిబి బ్యాంకులో స్వర్ణనిధి డిపాజిట్లు




**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా సహకార కేంద్ర బ్యాగ్ ఆధ్వర్యంలో స్వర్ణ నిధి డిపాజిట్ కింద ఈనెల 30వ తేదీ వరకు డిపాజిట్ల సేకరణ మహెూత్స కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు బ్యాంక్ ఏజీఎం కే వెంకటేశం తెలిపారు. ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్నుడిసిసిబి బుధవారం నాడు న్యాల్కల్ డిసిసిబి బ్యాంకులో సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏజీఎం వెంకటేశం మాట్లాడుతూ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మెదక్ ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు డిపాజిట్ల సేకరణ మహెూత్సవం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందులో స్వర్ణ నిధి కింద 444 రోజులకు పిక్సెట్ డిపాజిట్ పై సాధారణ వ్యక్తులకు అత్యధిక వడ్డీ రేటు 7.75 శాతం, వృద్ధులకు 8.25% వడ్డీ రేట్లు కల్పిస్తున్నట్టు ఆయన వివరించారు. అలాగే బ్యాంకులో యూపీఐ, గూగుల్ పే, ఫోన్ పే, మొబైల్ బ్యాంకింగ్, ఏటీఎం సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు. ముఖ్యంగా బ్యాంకు వినియోగదారులకు బ్యాంక్ లాకర్ సౌకర్యం కూడా ఉన్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ధనుంజయ కులకర్ణి, పిఎసిఎస్ చైర్మన్ సిద్ది లింగయ్య స్వామి, కార్యదర్శి బస్వరాజ్, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ షేక్ అశ్వక్, క్యాషియర్ అరుంధతి, వినియోగదారులు తదితరులు ఉన్నారు.

# వరి ధాన్యం, అంగన్వాడి పాఠశాలలపై పరిశీలన

**కొండాపూర్, మేజర్ న్యూస్**



హరిదాస్ పూర్ గ్రామంలో తహసీల్దార్ అశోక్ బుధవారం వరి ధాన్యం కొనుగోలు కార్యకలాపాలను పరిశీలించారు. దళారుల నమ్మకాల్లో పడకుండా, రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలకు ?2,389 మద్దతు ధరను అందిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాలను తనిఖీ . చిన్నపిల్లల పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, లోపాలు కనిపిస్తే వెంటనే సరిచేయాలని అదేశించారు. పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల హాజరు, చదువు ప్రమాణాలు, పాఠశాల పరిశుభ్రతపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఏసు మని పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# ఆర్టీసీ డ్రైవర్ పై దాడి

## ఇద్దరు నేరస్తులను జ్యుడీషియల్ రిమాండ్ తరలించిన పోలీసులు



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్** డ్యూటీలో ఉన్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ పై దాడి చేసి మరియు కులం పేరుతో దూషించి విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరు నేరస్తులను రాయికోడ్ పోలీసులు బుధవారం నాడు జ్యుడీషియల్ రిమాండ్ తరలించారు,ఈ సందర్భంగా జహీరాబాద్ డిఎస్పీ సైదా మీడియా సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 17వ తేదీ సోమవారం ఉదయం జహీరాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కోడూరు నుండి రాయికోడ్ కు వస్తుండగా మార్గ మధ్యలో హస్నాబాద్ గ్రామానికి చెందిన ఇద్దరు బోయిని శేఖర్,బోయిని సురేష్ వారి కారుతో ఆర్టీసీ బస్సును అపి రాకపోకలకు అంతరాయం కలిగించి కారును పక్కకు తీయమని అడిగిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ ప్రశాంత్ పై పాత పగ మనసులో పెట్టుకుని పక్కన ఉన్న రాయితో దాడి చేస్తే తప్పించుకోవడంతో చెప్పుతో కుడి భుజం పై కొట్టి గాయపరిచారు అలాగే కులం పేరుతో దూషించి విధులకు ఆటంకం కలిగించారని బస్సు డ్రైవర్ ప్రశాంత్ పిర్యాదు చేయడంతో విచారణ చేపట్టిన పోలీసులు దాడిచేసిన నిందితులపై ఎస్సి,ఎస్టీ కేసు నమోదు చేసి,రౌడీ షీట్ ఓపెన్ చేసి వారి వద్ద నుండి 3 మొబైల్ ఫోన్ లు,ఒక బాలెనో కారు ను స్వాధీనం చేసుకునిబోయిని శేఖర్,బోయిని సురేష్ ను బుధవారం అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ తరలించమని డిఎస్పీ సైదా తెలిపారు, అలాగే జహీరాబాద్ డివిజన్ పరిధిలోప్రభుత్వ ఉద్యోగులపై దాడిచేసి విధులకు ఆటంకం కలిగించిన,నేరాలకు పాల్పడిన,శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలోజహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్,సీఐ జక్కుల హనుమంతు,ఎస్సైలు చైతన్య కిరణ్,నారాయణ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ గారి జయంతి వేడుకలు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని సింగీతం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నాడు భారతరత్న స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ గారి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. సింగీతం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళ ప్రధానమంత్రి, పేదరిక నిర్మూలన కోసం అనేక పథకాలను రూపొందించి ప్రజల హృదయాలను చెరగని ముద్ర వేసిన ఉక్కు మహిళ, దేశసేవకై తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు అని తెలిపారు భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ అన్నారు దేశ సేవకై ఆమె చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఈయొక్క కార్యక్రమంలో సింగీతం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాజిద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మూసా పటేల్ సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీక్ మియా రాజ్ కుమార్ బాలయ్య కిష్టయ్య అనిల్ సోషల్ మీడియా కోర్డినేటర్ మోహన్ పెంటయ్య దుర్గాప్రసాద్ మైబల్లి బషీర్ మియా యాదుల్ మియా శంషు తుక్కన్న నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# నూతన ఎంపీడీవోకు ఫీల్డ్ అసిస్టెంట్ల సన్మానం

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**



న్యాల్కల్ మండల అభివృద్ధి అధికారిగా ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన షా గుప్త ఇఫత్ ను మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు బుధవారం నాడు ఎంపీడీవో కార్యాలయంలో మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవోను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవోను సన్మానించిన వారిలో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రెసిడెంట్ అబ్బాస్ అలీ, వైజ్యనాథ్,విట్టల్, రేణుక, అనుషమ్మ, చంద్రకళ, కృష్ణ తదితరులు ఉన్నారు.

# జిహెచ్ఎంసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కార్పొరేటర్





**రామచంద్రపురం మేజర్ న్యూస్**

జిహెచ్ఎంసి అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కార్పొరేటర్ గారు. ఈరోజు రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న కార్పొరేటర్ కార్యాలయంలో సమీక్ష సమావేశంలో అధికారులతో,కాలనీ అధ్యక్షులతో ఏర్పాటు చేసి రామచంద్రపురం డివిజన్లో జరిగిన,జరగాల్సిన పనుల గురించి చర్చించారు. అలాగే రామచంద్రపురం డివిజన్లో ప్రధానమైన ఉన్న శానిటేషన్ సమస్య,సీసీ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,గాంధీ బాలవిహార్ పార్క్,మయూరి నగర్ థీమ్ పార్క్,రిటైనింగ్ వాల్,కాంపౌండ్ వాల్,హిందూ శ్మశానవాటిక,క్రిస్టియన్,మైనారిటీ అభివృద్ధి,ఓపెన్ డ్రైన్,స్ట్రోమ్ వాటర్ డ్రైన్,రాయసముద్రం చెరువు అభివృద్ధి,స్ట్రీట్ లైట్స్,దోమల నివారణ,కరెంటు సమస్యలు ఇతర ఇతర పాములు నిమిత్తం ప్రతి ఒక్క సంబంధిత విభాగ అధికారులతో మాట్లాడి,ఎక్కడ పనులు ఆగకుండా చూడాలి అని అధికారులకు ఆదేశించిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు. అలాగే రానున్న డిసెంబర్ మొదటివారంలో మేయర్, కమీషనర్, మంత్రులు,ఏంఎల్ఏ లతో కలిసి రామచంద్రాపురం డివిజన్లో ఉన్న ప్రధాన అభివృద్ధి పనులు అనగా చెరువు సుందరీ కరణ,మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్,మీట్ మార్కెట్, గాంధీ బాలవిహార్ పార్క్,కాకతీయ నగర్ పార్క్,మయూర్ నగర్ పార్క్,ఇతర ఇతర సీసీ రోడ్,డ్రైనేజీ పనులు శంకుస్థాపన చెయ్యనున్నరు. కావున ప్రతి ఒక్కరూ తమ తమ విభాగ ద్వారా ఏర్పాట్లను వేగవంతం చేయాలని కోరారు. వారితో ఏఎంవోహెచ్ విజయమోహన్,ఈఈ సురేష్,డిఈ కృష్ణవేణి,ఏఈ లిఖిత,జలమండలి డిజిఎం శివకృష్ణ,మేనేజర్ లోకేష్,ఏఈ తిరుపతయ్య,అన్ని కాలనీ అధ్యక్షులు రఘురాం రెడ్డి,వీర్శెట్టి,మాధవ రెడ్డి,అమృత్ సాగర్,కలీం తదితరులు.

# మైదానంలో మైమరిపించిన గీతం విద్యార్థులు

## విజయ పతాకాలు ఎగరవేసిన విద్యార్థులు

## అభినందించిన గీతం ఉన్నతాధికారులు...

**పటాన్ చేరు మేనేజర్ న్యూస్**

గీతం విశ్వవిద్యాలయం హైదరాబాద్ లోని వివిధ క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శిస్తూ గీతం సంస్థకు కీర్తిని అందించిన విద్యార్థులకు అభినందనలు తెలిపిన అధ్యాపకులు. క్రీడ వేదికపై గీతం విద్యార్థులు విజయ పతాకాలు ఎగరవేశారు. చెన్నైలోని జేఎన్ఎల్ఎస్ స్లో జరిగిన ది చీఫ్ మినిస్టర్ ట్రోఫీ గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీలలో సి ఎస్ ఈ తొలి ఏడాది విద్యార్థి శ్రీశాంత్ స్వీట్ ఫైటర్ స్ట్రీట్ లో రజత పథకాన్ని సాధించారు. బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థి ఋషికేష్ మర్క హైదరాబాద్లోని హైటెక్ సిటీ లో నిర్వహించిన వివైబి యాక్టివ్ సీనియర్ టోర్నమెంట్లో 2025- 26 లో బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ లో బంగారు పతకాన్ని గెలుచుకున్నారు. గీతం మదన ఉపకులపతి ప్రొఫెసర్ డిఎస్ రావు డైరెక్టర్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ విఆర్ శాస్త్రి డైరెక్టర్ ఆఫ్ అంబిక క్రీడల విభాగం డిప్యూటీ డైరెక్టర్ నారాయణరావు చౌదరి విజేతలను ఘనంగా అభినందించారు.




# చైన్ స్నాచర్ల బెణుకు...

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

## మహిళను చూసి ఒక్క క్షణంలో దోపిడి...

## అపోలో ఫార్మసీలో ఘటన...

## నిందితుని కస్టడీలోకి తీసుకున్న పోలీసులు...



పటాన్ చేరు పట్టణ శివారులోని ఏపీ ఆర్ కాలనీ సమీపంలో ఉన్న అపోలో ఫార్మసీ దుకాణంలో నిఖిత అనే మహిళ పనిచేస్తుంది. రోజు మాదిరిగా దుకాణంలో పని చేస్తుండగా గుర్తుతెలియని యువకుడు వచ్చి మెడలో నుండి చైన్ తెంపుకొని పెళ్లెందుకు యత్నించాడు, దీంతో ఆమె గట్టిగా అరవడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. వెంటనే అపోలో ఫార్మసీ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వగా, ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సిసి ఫుటేజ్ ఆధారంగా దుండగుని కదలికలను గుర్తించారు. చైతన్య నగర్ కాలనీకి చెందిన లోకేష్ గా గుర్తించిన పోలీసులు, పట్టుబడ్డ నిందితుని పై పలు సెక్షన్లలో కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

# ఇందిరాగాంధీ జ్ఞాపకాలు ప్రతిధ్వనించిన జయంతి వేడుకలు

**పటాన్ చేరు నేచర్ న్యూస్**



పటాన్ చేరు పట్టణ పరిధిలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారతరత్న స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 109 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ నర్సింహారెడ్డి మాట్లాడుతూ... పటాన్ చేరు లో బీడీఎల్ ఆర్డినెక్స్ ఫ్యాక్టరీ, మరియు జహీరాబాద్లో మహేంద్ర ఇలా అనేక పారిశ్రామికవాళ్ళు స్థాపించి ప్రత్యక్షంగా పరోక్షంగా ఐదు లక్షల మందికి ఉపాధి కల్పించిన ఘనత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సేవలను స్మరించుకుంటూ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఇందిరాగాంధీ దేశ అభివృద్ధిలో పోషించిన పాత్రను గుర్తు చేసుకుంటూ సందేశ సమావేశాలు నిర్వహించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి మృతి

**మునిపల్లి మేజర్ న్యూస్:**

మండలంలోని అంతారం జీవన్ముక్త పాండురంగా విట్టలేశ్వర ఆలయం వద్ద ఉన్న గుండంలో స్నానం చేసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన అంతారం గ్రామంలో బుధవారం నాడు చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపిన వివరాలు. జహీరాబాద్ మండలం ఖాసీంపూర్ గ్రామానికి చెందిన ధనసిరి తుకారం (43) అనే వ్యక్తి మునిపల్లి మండలం అంతారం గ్రామంలో జాతర సందర్భంగా బంధువుల ఇంటికి మంగళవారం నాడు వచ్చాడు. అయితే పాండురంగ విట్టలేశ్వర ఆలయం వద్ద ఉన్న గుండంలో స్నానం చేసేందుకు బుధవారం ఉదయం దిగి ఈత కొట్టేందుకు ప్రయత్నించాడు.. ఆయనకు ఈత రాకపోవడంతో ప్రమాదవశాత్తు అందులో మునిగి మృతి చెందాడు. మృతుని భార్య ధనసిరి చిలకమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ఎం. రాజేష్ నాయక్ తెలిపారు.

# ఖాతాదారుల అవగాహన సదస్సు



**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక యందు బ్యాంకుల సేవల గురించి, బ్యాంకుల వలన ఉపయోగాలగురించి ,డిసిసి బ్యాంక్ వట్టిపల్లి శాఖ వారు, బుధవారము ఖాతాదారుల అవగాహన సదస్సు ఏర్పాటు చేసినారు. ఫీల్డ్ ఆఫీసర్ ఎం నాగేందర్ మాట్లాడుతూ !బ్యాంకులో ఖాతాదారులు డబ్బుతో పాటు ,లాకర్లలో బంగారం కూడా డిపాజిట్ చేసుకోవచ్చు .ఇంటి నిర్మాణానికి, వ్యవసాయానికి ,వాహనాలకు వివిధ వ్యాపారాలు, విద్యాభివృద్ధికి విద్యార్థులకు ,బంగారు సొమ్ములు మొదలగు వాటికి బ్యాంకులు లోన్లు అందిస్తాయి అన్నారు. నవంబరు 01 తేదీ నుండి 30,వ తేదీ వరకు (స్వర్ణనిది,డిపాజిట్) పథకంలో భాగంగా 44 4దినములు డబ్బులు డిపాజిట్ చేసిన వారికి 7.75% , 58 సంవత్సరాలు దాటిన వృద్ధులకు అయితే 8.25% వడ్డీ లభిస్తుంది అన్నారు .(స్వర్ణనిధి డిపాజిట్ )పథకంలో చేరి ,డిపాజిట్ చేసి ,ఖాతాదారులు లబ్ధి పొందాలి అన్నారు. మొబైల్ ఫోను ఉపయోగించడంలో తగు జాగ్రత్తలు తెలిపినారు .తెలియని యాప్స ఓపెన్ చేసి, సైబర్ నేరగాళ్లకు పిన్ నెంబర్ గాని ,ఆధార్ నెంబర్ గాని, బ్యాంక్ అకౌంట్ నెంబర్ గాని, చెప్పవద్దు. .ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ నాగేందర్ ,సొసైటీ కార్యదర్శి వి శ్రీకాంత్ తో పాటు ఖాతాదారులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని ఇందిరగాంధీ సేవలు చిరస్మరణీయం



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గ మున్సిపల్ పట్టణంలోని ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి స్వగృహంలో బుధవారం భారత నాయకత్వ శక్తిని ప్రపంచానికి చాటిన ఉక్కు మహిళా, మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరగాంధీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇందిరా గాంధీ భారతదేశ తొలి మహిళా ప్రధాన మంత్రిగా దేశానికి ఎలలేని సేవలందించారు భారత నాయకత్వ శక్తిని ప్రపంచానికి చాటిన ఉక్కు మహిళా ఇందిరా గాంధీ అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు దేశంలో గారిబి హటావో నినాదం తో దేశంలో బడుగుబలహీన వర్గాల ప్రజలకు అందరూ ఆర్థికంగా ఎదగాలని ఎన్నో సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు భారతదేశ రక్షణ రంగాన్ని అభివృద్ధి చేసిన మొదటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ఎస్సీ ఎస్టీల ప్రజలకు ప్రతి ఒక్కరికీ భూమిని అసైన్డ్ భూములను భూస్వాములను నుండి తీసుకొని పేద ప్రజలకు పంచిన చరిత్ర ఇందిరా గాంధీ గారిదని వారు అన్నారుఅలాగే ఇప్పుడు మనం అదరం అనుకుంటాం బ్యాంకు లోన్ లు కానీ రుణమాఫీ వంటివి తెచ్చింది ఇందిరాగాంధీ బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు రుణాలు ఇప్పించింది ఇందిరా గాంధీ అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ పట్టణ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# బస్సుల సంఖ్యను పెంచాలి

**జిన్నారం మేజర్ న్యూస్:**




జిన్నారం మున్సిపల్ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేలా బస్సుల సంఖ్యను పెంచాలని కళాశాల ప్రిన్సిపల్ కృష్ణ కుమార్ అన్నారు. బుధవారం ఆయన కళాశాలలో మాట్లాడుతూ... జిన్నారం మున్సిపాలిటీల పరిధిలో ఏకైక ప్రభుత్వ కళాశాల ఉందన్నారు. చుట్టుపక్కల 18 గ్రామాలకు చెందిన విద్యార్థులు కళాశాలలో చదువులు కొనసాగిస్తున్నారని తెలిపారు. కాగా విద్యార్థులకు బస్సుల సంఖ్య తక్కువగా ఉండడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కళాశాల సమయానుకూలంగా ఉదయం సాయంత్రం వేళల్లో ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచితే సమస్యకు పరిష్కారం లభిస్తుందని విజ్ఞప్తి చేశారు.

## జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన

## జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని ఇ తక్షిల పాఠశాలలో బుధవారం నారాయణఖేడ్ నియోజకవర్గ చరిత్రలోనే ఎప్పుడూ నిర్వహించనీ జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025-26 జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన 2024-25 ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రత్యేక చొరవతో జిల్లా విద్యాధికారుల సాహకారంతో ఖేడ్ లో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించిగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి షేట్కర్ చారిటేబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ శివాని షేట్కర్ అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను వీక్షించి విద్యార్థులతో మాట్లాడుతూ వారు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శన గురించి విద్యార్థులతో మాట్లాడుతూ వటి యొక్క ఉపయోగాలను విద్యార్థులతో ఎమ్మెల్యే సంజీవరెడ్డి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ మరియు ఖేడ్ మండలకు సంబంధించిన ఎంఈఓ లు మరియు ఉపాధ్యాలు విద్యార్థులు, ముక్య నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం




## ఉరి వేసుకుని యువకుడు మృతి

**న్యాల్కల్ సూర్య మేజర్ న్యూస్ :-**



చెట్టుకు ఉరి వేసుకుని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన రేజింతల్ గ్రామంలో బుధవారం నాడు చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి హద్నూర్ ఎస్సై సుజిత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రేజింతల్ గ్రామానికి చెందిన మహ్మద్ ఎజాజ్ (21) తండ్రి గత కొన్ని ఏళ్ల క్రితం మృతి చెందాడు. అదే తల్లివద్దనే ఉంటున్నాడు. అయితే మంగళవారం ఏం జరిగిందో ఏమో కానీ ఇంట్లో ఎవరు లేని సమయంలో బయటికి వెళ్లిపోయాడు. రాత్రి అయినప్పటికీ తిరిగి ఇంటికి రాలేకపోవడంతో బంధువులు, ఇటుపక్కల వెతికిన కనిపించలేదు. దీంతో ఎజాజ్ పై అనుమానం వచ్చి గ్రామ శివారులో తన తల్లి వెతకడంతో గ్రామ శివారులో గల ఓ రైతు పొలం వద్ద చెట్టుకు ఉరివేసుకొని కనిపించాడు. ఈ విషయాన్ని గ్రామస్తులకు, పోలీసులకు తెలపడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఎజాజ్ మృతికి గల కారణాలను తల్లికి అడిగి తెలుసుకున్నారు. కాగా వ్యక్తిగత కారణాలవల్లనే మృతి చెందినట్లు సమాచారం. మృతుని తల్లి నూర్జాహ బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సుజిత్ తెలిపారు.

# రాష్ట్ర స్థాయికి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు..




**దుబ్బాక మేజర్ న్యూస్:...**
బుదవారం రోజునసిద్దిపేట లోని కళావిపంచి నిలయంలో యువజన సర్వీసులు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో భాగంగా దుబ్బాక మండలం లచ్చపేట లోని మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న క్రాంతి కుమార్ చిత్రలేఖనం విభాగంలో ప్రథమ స్థానం పొంది రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. సైన్స్ ప్రదర్శన విభాగంలో పాఠశాలకు చెందిన ఎండీ అజీజ్ సృజనాత్మక ఆవిష్కరణను ప్రదర్శించి ద్వితీయ బహుమతి గెలుపొందారు. ఈ సందర్భంగా సిద్దిపేట కమిషనర్ విజయ్ కుమార్ ప్రాజెక్ట్ ను సందర్శించి అభినందనలు తెలిపారు. యువ ఉత్సవ్ పోటీలలో ప్రథమ ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులను గైడ్ టీచర్ రాదారి నాగరాజును ఉపాధ్యాయ బృందం ప్రిన్సిపల్ సామలేటి బుచ్చిబాబు ఎం ఈ ఒ జోగు ప్రభుదాస్ అభినందించారు.




# పేదరిక నిర్మూలన కై కృషిచేసిన వీరవనిత ఇందిరా గాంధీ



**దుబ్బాక / అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్:..**
మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న ఉక్కు మహిళ ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ భారత దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో హరిత విప్లవం పేదరిక నిర్మూలన కై కృషి చేసిన దీరవనిత అని కొనియాడారు. ఇందిరా గాంధీ ఉక్కు మహిళగా పేరు పొందారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఆశయాలను కొనసాగిస్తూ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు గుండా శంకర్ పోతారం అనసూయ ప్రతాప్ మండల ప్రధాన కార్యదర్శి కోణపురం బాలు యాదవ్ మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత ఆత్మ కమిటీ డైరెక్టర్లు గాజుల రమేష్ కర్ణం పల్లి రమేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి భూంపల్లి భీంరావు దుబ్బరాజం చిట్టాపురం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే.....

**చేర్యాల/మేజర్ న్యూస్.....**
చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో మంగళవారం రోజు గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో ప్రమాదానికి గురైౖ హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను బుధవారం జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి పరామర్శించి అధైర్య పడవద్దని అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం ఈ ఘటనలో గాయపడిన శెట్టే భాస్కర్ కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితులను వైద్య చికిత్సలు అందిస్తున్న వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన భాస్కర్ కుటుంబ సభ్యులు అధైర్య పడకుండా వైద్య చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. తమ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భావించారు.



# ఉచితంగా చీరల పంపిణీ



**మేజర్ న్యూస్, నంగునూరు:-**
సొంత ఊరును ఎప్పుడు మరువ వద్దని బద్దిపడగ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తడిసిన ప్రశాంత్ రెడ్డి అన్నారు. నంగునూరు మండల పరిధిలోని బద్దిపడగ గ్రామానికి చెందిన తడిసిన ప్రశాంత్ రెడ్డి చిన్నతనములోనే హైదరాబాదులో స్థిరపడ్డాడు. అయినప్పటికీ నాటి నుండి నేటి వరకు కూడా అమ్మానాన్నల పేరు ప్రతిష్ట కోసం గ్రామంలో ఉన్న ఆస్తులను అలాగే ఉంచుకొని ఏదో ఒక రూపంలో నిరుపేదలకు సహాయపడుతూ గ్రామస్తుల మన్ననలను పొందుతూ ఆపద వస్తే నేనున్నానంటూ గ్రామానికి సేవలు చేస్తూనే ఉన్నాడు. ఈమధ్యనే ప్రశాంత్ రెడ్డి చిన్న కూతురు వివాహం విదేశాల్లో జరిగింది. హైదరాబాద్ లో జరిగిన రిసెప్షన్ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు వివిధ పార్టీల నాయకులు హాజరై ఆశీర్వదించారు. బుధవారం వివాహం పురస్కరించుకుని గ్రామంలో బుధవారం విందు భోజనాలు ఏర్పాటు చేశారు. గ్రామములో నున్న దాదాపు 1200 మంది మహిళలకు ఉచితంగా చీరలను కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ డబ్బు ముఖ్యం కాదని గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదల ప్రేమ, అనురాగం, ఆప్యాయత ముఖ్యమన్నారు. ఎంత డబ్బు ఉన్నప్పటికీ పుట్టిన గడ్డను మరచి పోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట రాజాం,రాజు, నరసింహ రెడ్డి, వెంకన్న ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్...**



స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం రోజున జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్క సతీష్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ గరీబి హటావో బ్యాంకుల జాతీయ కరణ రోటి కపుర ఔర్ మఖాన్ సీలింగ్ భూములకు పట్టాలు ఇప్పించిన ఘనత ఇందిరాగాంధీకే దక్కిందని అన్నారు.ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం రైతన్న లో కోసం పంచవర్ష ప్రణాళిక తీసుకువచ్చినటువంటి చరిత్ర కాంగ్రెస్ పార్టీది ఇందిరా గాంధీకె దక్కింది అని చెప్పారు.రైతన్నల కోసం పంచవర్ష ప్రణాళిక తీసుకువచ్చినటువంటి చరిత్ర కాంగ్రెస్ పార్టీది ఇందిరా గాంధీ కి దక్కింది అన్నారు. ఇందిరాగాంధీ ఉక్కు మనిషిగా పేరు తెచ్చుకొని మన దేశ కీర్తిని ప్రపంచపుటల్లో అగ్రగామిగా ముందుకు తీసుకువచ్చిన చరిత్ర ఆమె కే దక్కిందన్నారు.ఆమె ఆశ సాధన కోసం ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.

# రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**మేజర్ న్యూస్, నంగునూరు:-**
అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టుకొని స్టేషన్ కు తరలించినట్లు రాజగోపాల్ పేట ఎస్సై టి.వివేక్ తెలిపారు.ఈ నెల 16 న రాజగోపాల్ పేట గ్రామానికి చెందిన శివరాత్రి బాబు తన ట్రాక్టర్ లో నంగునూరు వాగు నుండి పాలమాకుల గ్రామానికి అదే విధంగా ఈ నెల 18 న కొహెడ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన చామంతుల రాజు తన ట్రాక్టర్ లో దొంగతనంగా ఇసుకను బస్వాపూర్ వాగు నుండి బద్దిపడగ గ్రామానికి తరలిస్తుండగా రాజగోపాల్ పేట పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి బుధవారం కోర్టులో హాజరు పరిచామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఏలాంటి అనుమతులు గాని పర్మిషన్ లు గానీ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై చట్ట పరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం



**చేర్యాల/మేజర్ న్యూస్....**

దివంగత మాజీ ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి, బ్లాక్ కాంగ్రెస్ చేర్యాల అధ్యక్షులు మంజే మల్లేశం అన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మండలంలోని నాగపూరి గ్రామంలోని ఇందిరాగాంధీ విగ్రహనికి కాంగ్రెస్ నేతలు పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంచి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్ము రవి, మంజే మల్లేశం మాట్లాడుతూ...దేశ స్వాతంత్ర పోరాటంలో తండ్రి జవహార్‌లాల్ కలిసి ఇందిరా గాంధీ ఎంతో చురుగ్గా పాల్గొన్నారన్నారు. ప్రధానిగా బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. రూపాయి మూల్యాంకణం, రాజాభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ వంటి అనేక సంచలన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే దేశాభివృద్ధి, సమాజ ప్రగతి సాధ్యపడుతుం దన్నారు. భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో, నల్ల పోచమ్మ ఆలయ చైర్మన్ గూడెపు మహేష్,దానంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మాదాసు మల్లేశం,కొల్పుల యాదగిరి, చిరుమల్ల శ్రీనివాస్, జీడాల సురేష్, బుచెల్లి నర్సింహులు, దేవనబోయిన కరుణాకర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిద్ధి వినాయక ఆలయంలో ట్రైని కలెక్టర్ పూజలు



**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం రేజింతల్ గ్రామ శివారులో గల శ్రీ సిద్ధి వినాయక ఆలయంలో బుధవారం నాడు ట్రైన్ కలెక్టర్ ప్రతిభా శేఖర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంత కుముందు ఆలయ పరిసర ప్రాంతాలను ఆమె పరిశీలించారు. అక్కడ నుంచి ఎమ్మార్వో కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రైన్ కలెక్టర్ శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంట ఎమ్మార్వో ప్రభులు, డిప్యూటీ ఎమ్మార్వో రాజిరెడ్డి, ఆర్ ఐ శ్యామ్ రావు తదితరులు ఉన్నారు.



# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**మేజర్ న్యూస్, నంగునూరు:-**

నంగునూరు మండలం కేంద్రం లో బుధవారం ఇందిరా గాంధీ 108 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ భారత తొలి మహిళా ప్రధానిగా దేశం లోని పేదరిక నిర్ములన ద్యేయంగా, గరీబ్ హటావో నినాదంతో పంచవర్ష ప్రణాళికతో పేదలకు, కూడు, గుడ్డా,నీడ కల్పించి పేదలందరికి అమ్మయ్యారని కొనియాడారు.పాకిస్తాన్, బాంగ్లాదేశ్ లపై యుద్ధం లో గెలిచి ఉక్కు మహిళా గా పేరు పేరుగాంచరన్నారు.ఈ కార్యక్రమం లో చెలికాని యాదగిరి, అనరాజు నాగరాజు, గౌరబోయిన సంపత్, జంగిటి శ్రీనివాస్,చేర్యాల బాలయ్య, కరెడ్ల వెంకట్ రెడ్డి, రాగుల కృష్ణ,జైపాల్ రెడ్డి, రాగుల కనకయ్య, తుపాకుల శ్రీనివాస్, విక్రమ్ రెడ్డి,బెదురు శ్రీశైలం,ముక్కెర లింగం, దేవులపల్లి శ్రీకాంత్, ఆరెపల్లి సురేష్, కందికట్ల రాజు,అనరాజు శ్రీకాంత్,బడే సాంబయ్య ,గౌరబోయిన రాజు,దేవులపల్లి పర్శరాములు, మహేందర్,రామకిష్టయ్య,ఎండీ బోలె పషా, లు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

భారత తొలి ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేక మల్లేశం పార్టీ నాయకులతో కలిసి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత తొలి ప్రధాని దేశంలోని పేదరిక నిర్మూలన ధ్యేయంగా గరీబ్ హటావో నినాదంతో పంచవర్ష ప్రణాళికతో పేదలకు కూడు గుడ్డ నీడ కల్పించింది ఇందిరాగాంధీ అని కొనియాడారు. ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బోయిని శ్రీనివాస్, భువనగిరి పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి మారెళ్ళ భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షు లు మనోహర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు సుందరగిరి సత్యనారాయణ, మండల నాయకులు ఇట్టబోయిన కనక చంద్రం, పిఏసిఎస్ డైరెక్టర్ కాటం బాలయ్య, నాయకులు వేల్పుల ప్రకాశం, గుండెగోని మల్లేశం, పండుగ వేణుగోపాల్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజ్ మహాసభ వార్షికోత్సవ గోడ పత్రిక విడుదల

**కొండపాక మేజర్ న్యూస్....**

. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ మహాసభ 11 వార్షికోత్సవ వేడుకల గోడపత్రికలు కొండపాక మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఆధ్వర్యంలో గోడ పత్రికలు ఆవిష్కరించారు మండల పరిధిలోని ఎలికట్టచౌరస్తా వద్ద బుధవారం ఆవిష్కరించి ఈనెల 21 తేదీన మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ వద్ద ముదిరాజ్ జెండాను ఆవిష్కరించాలనిఆయన పిలుపునిచ్చారు ముదిరాజుల ఐక్యత ఉండాలని ప్రతి పనికి ముందుండి గ్రామాల అభివృద్ధికి తోడ్పడే వారే ముదిరాజులని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మండల ప్రధాన కార్యదర్శి పాతర కొండల్ విద్య శివకుమార్ వీర సత్యం సుదర్శన్ శ్రీనివాస్ చంద్రం కిష్టయ్య స్వామి వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# యశ్వంత్ రెడ్డియే సొసైటీ ఛైర్మన్



**టేక్మాల్, మేజర్ న్యూస్:** హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో యశ్వంత్ రెడ్డినే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ గా కొనసాగిస్తూ డీసీవో ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయనకు డీసీవో కరుణాకర్ ఉత్తర్వులను అందజేశారు. టేక్మాల్ సొసైటీ చైర్మన్ గా కొనసాగుతన్న ఆయనపై కాంగ్రెస్ పార్టీ బలపర్చిన డైరక్టర్లు కొందరు అవినీతి ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో డీసీవో ఆయన్ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. అవినీతి ఆరోపణలు నిరూపింతం కాకుండానే తనను ఏ విధంగా సస్పెండ్ చేస్తారని హైకోర్టును ఆశ్రయించారు. విచారణ పూర్తి కాకుండానే కొందరి డైరక్టర్ల ఫిర్యాదు, అధికార పార్టీ ప్రోద్భలంతో తనను సస్పెండ్ చేయడం సరికాదని కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో సొసైటీ కమీషనర్ సమర్పించిన నివేదిక ఆధారంగా యశ్వంత్ రెడ్డిపై ఎలాంటి అవినీతి ఆరోపణలు రుజువుకాలేదని, అందుకు తాము సస్పెండ్ ను ఎత్తివేస్తూ 2014 ఆగస్టు 14 తేదీకి ముందు ఉన్న పాలక వర్గాన్ని కొనసాగించనున్నట్లు పేర్కొవడంతో పాత పాలక వర్గాన్ని యాధాతదంగా కొనసాగిస్తున్నట్లు నవంబర్ 19, 2025న డీసీవో ఉత్తర్వులను జారీ చేశారు. దీంతో పాత పాలక వర్గమే కొనసాగుతున్నట్లు ఉత్తర్వుల్లో వెల్లడైంది. పర్సన్ ఇంచార్జీ చైర్మన్ యశ్వంత్ రెడ్డి, పర్సన్ ఇంచార్జీ సభ్యులుగా వెంకయ్య, ఆకులపల్లి పాపయ్య, సాదు కిషన్, చందర్, బాగారెడ్డిగారి నర్సింహారెడ్డి, మంగమ్మ, పులి సత్యనారాయణ, ముదియాడ శ్రీశైలం, నాయికోటి శ్రీరాములు, సర్వని లక్ష్మీలు కొనసాగుతున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో నేటి నుంచి టేక్మాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాత పాలక వర్గమే కొనసాగనుంది.

## పిఏసిఎస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన రాజు యాదవ్



**రేగోడు మేజర్ న్యూస్:** జిల్లాలో కొందరు పిఏసిఎస్ చైర్మన్ లకు తొలగించి వారి స్థానంలో సొసైటీలో ప్రత్యేక అధికారులను నియమించి బాధ్యతలు ఇవ్వడం జరిగింది, కొనసాగుతున్న పిఏసిఎస్ చైర్మన్ లు పాలకవర్గం కోర్టుకు వెళ్లిన సంగతి తెలిసిందే.బుధవారం రేగోడు సొసైటీలో- తిరిగి పాత పాలకవర్గం చైర్మన్ లను కొనసాగించాలని కోర్టు తీర్పు ఇవ్వడంతో, కోర్టు తీర్పు అనుసరించి జిల్లా అధికారి(డిసిఓ) కర్ణాకర్ ఉత్తరులు ఇవ్వడంతో రేగోడు పిఏసిఎస్ చైర్మన్ గా రాజు యాదవ్ పదవి బాధ్యతలను చేపట్టారు. తిరిగి బాధ్యతలు చేపట్టిన చైర్మన్ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చైర్మన్ పేర్కొన్నారు

## చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలి



**పెద్దశంకరంపేట, మేజర్ న్యూస్** విద్యార్థులకు చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని మండల విద్యాధికారి డి. వెంకటేశం అన్నారు. బుధవారం ఆయన కొత్తపేట ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరును, వారి విద్యా సామర్థ్యాలను, బోధన పచ్చ సలను పరిశీలించారు. విద్యార్థులతో పుస్తకాలను చదివించి మరింత మెరగవ్వాలని సూచించారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**రామాయంపేట మేజర్ న్యూస్** నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఇందిరాగాంధీ దేశంలో గరీబీ హటావో అని దేశంలో బీద ప్రజలు ఉండద్దని చూసిన తొలి మహిళ ప్రధాని ఇందిరాగాంధీని కొనియాడారు. ఆమె ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కొమ్మాట సొమ్ము బాబు, సత్యనారాయణ రెడ్డి, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, సిద్ధా గౌడ్, మోహన్ రెడ్డి, బన్నీ గౌడ్, ఎదుగని అంజయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి.



**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని ఆయా గ్రామాల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని పెద్దశంకరంపేట ఎంపీడీవో షాకీర్ అలీ అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేట లోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. గ్రామాలలో ఇప్పటివరకు ఇందిరమ్మ పథకం కింద లబ్ధిదారులకు మంజూరైన గృహాలకు సంబంధించి పనులు ప్రారంభించిన వివరాలు సేకరించడం జరిగిందన్నారు.. ఈ నివేదికను ఉన్న జిల్లా ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు.. అనంతరం ఇందిరమ్మ గృహాలు మంజూరైన పనులు ప్రారంభించని లబ్ధిదారుల జాబితా రద్దు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీఓ క్రాంతికుమార్.. గృహ నిర్మాణ శాఖ ఏఈ ప్రియ.. ఈజీఎస్ ఏపీవో సంతోష్ కుమార్ పంచాయతీ కార్యదర్శులు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలి.. ఎంపీడీవో షాకీర్ అలీ..

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్** గ్రామాల్లో ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలని పెద్ద శంకరంపేట ఎంపీడీవో షాకీర్ అలీ అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఉపాధి హామీ పనులపై గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరం ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టబోయే పనులపై గ్రామస్తులతో చర్చించి తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో సంతోష్ కుమార్ టిఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు పాల్గొన్నారు..



## భూమిని కాపాడండి అంటూ అవగాహన

**పాపన్నపేట మేజర్ న్యూస్:**



యూత్ అండ్ ఎకో క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన పాపన్నపేట లో ఉన్నత పాఠశాల విద్యార్థులు భూమిని కాపాడండి అంటూ పాపన్నపేట అంగట్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగడికి చుట్టుపక్కల మండలాల నుండి సుమారు 30 గ్రామాల ప్రజలు వస్తుంటారు, వీరికి విద్యార్థులు అంగట్లో తిరుగుతూ అవగాహన కల్పించారు ఇందులో భాగంగా మొక్కలు నాటండి ప్రకృతిని కాపాడండి జంతువులను సంరక్షించండి, విద్యుత్ ఆదా చేయండి, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించండి, నీటిని సంరక్షించండి, కాలుష్యాన్ని నివారించండి చెత్త కోసం బుట్టలను వాడండి అంటూ అంగట్లో తిరుగుతూ పాంప్లెట్లు పంచుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మహేశ్వర్ , ఉపాధ్యాయులు వెంకటేశం, అంజా గౌడ్ ,ప్రవీణ్,భట్టు నాగరాజు, యాదయ్య, నింగప్ప, మోహనావు, వేణుగోపాల్ రెడ్డి, శ్రవణ్, రవికాంత్, కృష్ణ కాంత్, రియాజ్, శ్రీహరి, విశ్వనాథ్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి...

**పాపన్నపేట మేజర్ న్యూస్:** ట్రాక్టర్ ఆటో ఢీ కొన్న ఘటనలో ఒకరు మృతి చెందిన సంఘటన మండల పరిధి నాగ్సాన్ పల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు...పోడ్చన్ పల్లి గ్రామానికి చెందిన పచ్చ దేవరాజ్(17) వృత్తి రీత్యా విద్యార్థి..ఇతను గ్రామానికి చెందిన మరికొందరితో కలిసి అపుడపుడు క్యాటరింగ్ బాయ్ వెళ్తున్నాడు.మంగళవారం ఉదయం గ్రామానికి చెందిన కొందరితో కలిసి ఆటోలో ఏడుపాయలకు వెళ్లాడు.అక్కడ క్యాటరింగ్ ముగించుకొని తిరిగి ఇంటికి ఆటోలో వస్తుండగా నాగ్సాన్ పల్లి గ్రామ శివారులోకి రాగానే ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ ఆటోను ఢీ కొట్టింది.దీంతో ఆటో బోల్తా పడగా ఆటోలో ఉన్న దేవరాజ్ తో పాటు ఆటోలో ఉన్న మరికొందరికి గాయాలయ్యాయి.స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం వారిని అంబులెన్సులో మెదక్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.దేవరాజ్ పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తుండగా అర్ధరాత్రి సమయంలో మార్గమధ్యలో మృతి చెందాడు.మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**నర్సాపూర్ మేజర్ న్యూస్:** తోటి స్నేహితుడు హఠాన్మరణం చెందడంతో మృతుని కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సాయం అందజేశారు. మండల పరిధి ధర్మసాగర్ గ్రామానికి చెందిన చిత్తారి కాళిదాసు 40 గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు. కాళిదాస్ అంత్యక్రియలు బుధవారం ధర్మసాగర్ గ్రామంలో నిర్వహించారు. కాళిదాసు స్నేహితులు 1999-2000 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ అందరూ కలిసి వాట్సాప్ గ్రూప్ ద్వారా ఒకట్లై 30 వేల రూపాయల నగదును కాళిదాస్ భార్య పుష్పకు అందజేశారు. కాళిదాసు కు ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు ఉన్నారు. చిన్న వయసులో కాళిదాస్ అకాల మరణం బాధిస్తుందని స్నేహితులు అన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని స్నేహితులు భరోసా కల్పించారు. మిత్రులు చంద్రం కృష్ణ గౌడ్, అంపటి సంతోష్ కుమార్, సందేగళ్ళ మల్లేష్, శరత్ కుమార్, రమేష్,నర్సింలు గౌడ్, వెంకటేష్ రమేష్ , నర్సింలు, వడ్ల భిక్షపతి, బండమీది శంకర్ గౌడ్ , పోచగౌడ్ లు అందజేశారు.



# జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలి




**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం మండల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని స్థానిక తాహసిల్దార్ శ్రీనివాస్ కు మండల విలేకరులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా వార్తలు రాస్తూ గత 10 సంవత్సరాల నుండి పత్రికా రంగంలో పనిచేస్తున్న రిపోర్టర్లకు ఇండ్ల స్థలాల పట్టా సర్టిఫికెట్లు ఇప్పించడంలో గత ప్రభుత్వం పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్న అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదు. గత నెల రోజుల క్రితం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మండల రిపోర్టర్లకు ఇండ్ల స్థలాల పట్టా సర్టిఫికెట్లను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు లెటర్ అందించడం జరిగింది. ఇప్పటివరకు కలెక్టర్ స్పందించడం లేదని రిపోర్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే నిజాంపేట మండల రిపోర్టర్లకు ఇండ్ల స్థలాల పట్టాలను ఇప్పించాలని రిపోర్టర్లు జిల్లా అధికారులను వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ రిపోటర్ బండారి చంద్రయ్య, ప్రజాపక్షం రిపోర్టర్ దుబాసి సంజీవ్, ఆంధ్రప్రభ రిపోర్టర్ చంద్రకాంత్ గౌడ్, వి6 వెలుగు రిపోర్టర్ పెద్ద బోయిన స్వామి, పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే....



**మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్...**

దూల్మిట్ట మండలంలోని వివిధ గ్రామాలలో లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి బుధవారం దూల్మిట్ట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి కి తోడుగా తులం బంగారంను అందించాలని వారు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు ఆయన చెక్కులను అందజేశారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లతో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. ప్రధానంగా తులం బంగారం కోసం ఆడబిడ్డలు ఆశాజనకంగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో రాజకీయాలకు చేయాలని ఎన్నికల తర్వాత అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా పనిచేయాలని అన్నారు. నియోజకవర్గంలో పేద ప్రజల ఆరోగ్యపై లక్ష్యంగా తాను పనిచేస్తున్నట్లు తెలిపారు. ఏఎంసి వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ పహీమ్, ఆర్ ఐ రవీందర్, బిఆర్ఎస్ మద్దూర్, దూల్మిట్ట,మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్,మంద యాదగిరి, మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట గౌడ్, మాజీ సర్పంచ్ దుబ్బుడు దీపికా వేణుగోపాల్ రెడ్డి, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు బడుగు సాయిలు, నాయకులు పుట్ట వెంకట రమణారెడ్డి, బర్మ రాజ మల్లయ్య, ఇమ్మడి సంజీవరెడ్డి, బావండ్లపల్లి కృష్ణ, సుశాలపురం బాలయ్య, పోతరాజు మధు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఈతపోటీల్లో రెహమాన్ అద్భుత ప్రతిభ

## రెండు రజత పతకాలు సాధించిన శ్లోకాస్ శ్రీవాణి హై స్కూల్ విద్యార్థి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి పట్టణానికి చెందిన శ్లోకాస్ శ్రీవాణి హై స్కూల్ లో ఎనిమిదోవ తరగతి చదువుతున్న విద్యార్థి మహమ్మద్ అబ్దుర్ రహమాన్ సిద్దిఖ్ పెద్దపల్లి జిల్లా సెంచ్నరీ కాలనీ, రాణి రుద్రమదేవి స్టేడియం స్విమ్మింగ్ పూల్ లో నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఈతల పోటీలో మూడో స్థానంలో నిలిచి వివిధ స్టాక్ లో రెండు రజత పతకాలు సాధించిచాడు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాసరావు మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ ను అభినందించారు. ఇలాంటి పోటీల్లో రాష్ట్ర దేశస్థాయిలో మరింత ప్రతిభ కనబరిచి మంచి పేరు గడించాలని ఆశిస్తున్నానని తెలిపారు. సంగారెడ్డి జిల్లా ఎస్ జి ఎఫ్ స్విమ్మింగ్ పోటీలలో అత్యధిక పథకాలను సాధించినందుకు గాను జిల్లా ఇన్చార్జ్ శేషు కుమార్ కు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్ రావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. స్విమ్మింగ్ కోచ్, సంగారెడ్డి జిల్లా సిమ్మింగ్ ఇంచార్జ్ శేషు కుమార్ మాట్లాడుతూ అబ్దుర్ రెహమాన్ అండర్ 14 లో బ్రెస్ట్ స్టాక్ 100 మీటర్స్ , ఇండివిజువల్ మెడ్లి 200 మీటర్స్ లో రెండు రజత పథకాలను సాధించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. డి వై ఎస్ ఓ కాసిం బేగ్ సంతోషం వ్యక్తం చేస్తూ మునుముందు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. డి ఎస్ ఏ సిబ్బంది అభినవ్, దీపిక, పవన్ కళ్యాణ్ స్విమ్మింగ్ పూల్ సిబ్బంది పవన్,కృష్ణ,కుమార్ రెహమాన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఝాన్సీ లక్ష్మీబాయిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి ఏబీవీపీ..

**రామాయంపేట మేజర్ న్యూస్**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ABVP రామయంపేట శాఖ సాయికృప కళాశాలలో ఘనంగా జయంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కేల్ కో కన్వీనర్ బండారి ప్రశాంత్ మాట్లాడుతూ, 197వ ఝాన్సీ రాణి లక్ష్మీ భాయ్ జయంతి సందర్భంగా ఝాన్సీ రాణి లక్ష్మీ భాయ్ యొక్క గొప్ప తనం గురించి చెప్పడం జరిగింది .అతి చిన్న వయసులో వివాహం చేసుకుని అటు కుటుంబానీ చూసుకుంటూ ఆటు సమాజంలో బ్రిటిష్ పరిపాలనలో ప్రజలకు జరుగుతునటువంటి అరాచకాలను ఏదురు నిలిచి పోరాడింది.భారత దేశానికి రాణి లాగా నిలిచింది. ఈరోజు సమాజంలో ఎన్నొ రంగాలలో మహిళలు దూసుకోవెళ్తున్నారు కావున అమ్మాయి అబ్బాయి అనే తేడా లేకుండా అన్ని రంగాలలో ముందు ఉండి నడిపించాలి . స్త్రీ అంటేనే ఓపికకి మారుపేరు అలాంటి స్త్రీ అనుకుంటే ఏదైనా సాధించవచ్చు అని చెప్పడం జరిగింది. ధైర్య సాహసాలతో అమ్మాయిలు ఎలాంటి పనిని అయిన సాధించవచ్చు అని చెప్పారు . ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి అర్జున్ ఆదర్శ్ నవీన్ భరత్ సింగ్ కార్యకర్తలు అరవింద్ భాను భాస్కర్ దీక్షిత్ వినయ్ శ్రీ అలేఖ్య తదితరులు పాల్గొన్నారు

# రామాయంపేట పిఏసీఎస్ పాలకవర్గం పదవీకాలం పొడిగింపు

- కోర్టు ఆదేశాల మేరకు జిల్లా సహకార శాఖ ఉత్తర్వులు జారీ
- బాధ్యతలు స్వీకరించిన చైర్మన్, బాజా చంద్రం



**-రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) పాలకవర్గం పదవీకాలాన్ని పొడిగిస్తూ జిల్లా సహకార శాఖ బుధవారం ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా అధికారులు ఆర్డర్ లో తెలిపారు. గతంలో కొన్ని కారణాల వల్ల రామాయంపేట పీఏసీఎస్ పాలకవర్గం పదవీకాలం పొడిగింపును ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో చైర్మన్ బాదే చంద్రంతో పాటు, పాలకవర్గ డైరెక్టర్లు బక్కన్న గారి సులోచన, సుధాకర్ రెడ్డి, రమావత్ లక్ష్మి, లక్ష్మారెడ్డి, భాగ్యలక్ష్మిలు ఈ విషయమై న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. పీఏసీఎస్ పాలకవర్గ కాలపరిమితిని పొడిగించాలని కోర్టు ఆదేశాలు జారీ చేయడంతో, ఆ ఆదేశాల మేరకు పాలకవర్గం కాలపరిమితిని పొడిగిస్తూ జిల్లా సహకార శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. జిల్లా సహకార శాఖ ఆదేశాల అనంతరం, బుధవారం చైర్మన్ బాదే చంద్రం, డైరెక్టర్లు తిరిగి బాధ్యతలు స్వీకరించారు. అయితే, కోర్టుకు వెళ్ళని ఇద్దరు డైరెక్టర్ల కాలపరిమితిని మాత్రం జిల్లా సహకార శాఖ పొడిగించకపోవడం గమనార్హం.

# సీ ఆర్ ఎం ఎఫ్ చెక్‌ల పంపిణీ

**చేర్యాల మేజర్ న్యూస్....**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలో రేణుకా గార్డెన్స్‌లో జరిగిన సీ ఆర్ ఎం ఎఫ్ చెక్‌ల పంపిణీ కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ:జనగామను ఆరోగ్య జనగామగా తీర్చిదిద్దడమే నా ప్రధాన లక్ష్యం అని తెలిపారు.గత రెండు సంవత్సరాలుగా తన స్వంత నీలిమ హాస్పిటల్‌లో నియోజకవర్గ ప్రజలకు సొంత ఖర్చులతో ఉచిత వైద్యం అందిస్తున్నట్టు, రాబోయే మూడు సంవత్సరాల పాటు ఇదే విధంగా కొనసాగిస్తానని చెప్పారు.హాస్పిటల్‌లో లేని ప్రత్యేక వైద్య సేవల కోసం నిమ్స్, ఇతర నిపుణులతో సమన్వయం చేసి, మంచి చికిత్స అందించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అవసరమున్న వారికి జారీ చేస్తామని, అలాగే డబ్బు ఖర్చు చేసి చికిత్స పొందినవారికి సీ ఆర్ ఎం ఎఫ్ చెక్కు త్వరగా అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ కార్యకర్తలు, లబ్ధిదారులు, పాల్గొన్నారు